31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శనివారం 18 ఏప్రిల్ 2026 పేజీలు : 8

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 17:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత దేశంలో విశిష్టమైన పాత్ర పోషించారని వారు చేసిన సేవలు చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి వారి వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా మరియు భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా అనేక సేవలు అందించారని మరియు వారి యొక్క పరిజ్ఞానంతో ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల యొక్క శ్రేయస్సు కోరిన గొప్ప -2లో

# రోడ్డు భద్రత

ప్రతి ప్రాణం విలువైందే

అరైవ్ అలైవ్' లక్ష్యంగా ముందుకు సాగాలి

తెలంగాణ డీజీపీ బి శివధర్ రెడ్డి



# సామాజిక బాధ్యత





**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 17:** వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్క రూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ రవాణా శాఖల సమ న్వయంతో 'అరైవ్ అలైవ్' కార్యక్ర మాన్ని ఒక సామాజిక ఉద్యమంగా చేప ట్టిందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య కంటే రోడ్డు ప్రమాదాలే అతిపెద్ద సవాలుగా మారా యని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రాష్ట్రంలో హత్యల వల్ల 800 మంది ప్రాణాలు కోల్పోగా, రోడ్డు ప్రమాదాల వల్ల ఏకంగా 7500 మంది మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా డీజీపీ ప్రసంగిస్తూ ముఖ్యాం శాలను వివరించారు: సామాజిక ఉద్యమంగా రోడ్డు భద్రత: రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్, రవాణా శాఖల బాధ్యత మాత్రమే కాదని, వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు అందరూ ఇందులో భాగస్వాములు కావాలని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిం చారని తెలిపారు. అందుకే మొదటిసారిగా పోలీస్ శాఖ కార్యక్ర మాన్ని లి'ప్రజా పాలన – ప్రగతి ప్రణా లిక'లిలో చేర్చడం జరిగిందన్నారు. హెల్మెట్ ప్రాముఖ్యత: జిల్లాలో జరుగు తున్న ప్రమాదాల్లో 70% మరణాలు ద్విచక్ర వాహనదారులవే ఉంటున్నాయి. బైక్ నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, తప్పనిసరిగా స్ట్రిప్ పెట్టుకోవాలని సూచించారు. స్ట్రిప్ లేకపోతే ప్రమాద సమయంలో హెల్మెట్ ఎగిరిపోయి ప్రాణాపాయం సంభవిస్తుం దని హెచ్చరించారు. అపోహలు వద్దు: హెల్మెట్ పెట్టుకుంటే వెంట్రుకలు ఊడిపో తాయనేది కేవలం అపోహ మాత్రమేనని, తనకు జుట్టు ఊడిపోవడానికి హెల్మెట్‌కు సంబంధం లేదని తన వ్యక్తిగత ఉదాహరణతో వివరిస్తూ నవ్వులు పూయించారు. హెల్మెట్ ధరించడం -2లో



### విద్యకు ప్రథమ ప్రాధాన్యం

## ఇస్తున్న ప్రభుత్వం

- జగిత్యాలలో త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.
- లక్ష్మీపూర్ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించ డానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతు న్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ -2లో

### ప్రమాద సమయంలో

## ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ కీలకం

- ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యత
- రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే "రహ్ వీర్" పథకం ద్వారా రూ.25,000 పారితోషికం
- ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్, ప్రాథమిక చికిత్స కీలకమని, ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యత అని,రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే "రహ్ వీర్" పథకం ద్వారా రూ. 25,000 పారితోషికం అందించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా "అరైవ్.. అలైవ్" కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఫస్ట్ రెస్పాండర్లు సిపిఆర్, ప్రాథమిక చికిత్స శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న దుకాణాలు, హోటళ్లు, పంక్చర్ షాపులు, పెట్రోల్ బంకులు నిర్వహించే వ్యక్తులు పాల్గొన్నారు. ఈ -2లో

## సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అవమానిస్తున్న బీజేపీ

### -సిటి కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్



**చురకలు ప్రతినిధి కరీంనగర్:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను, తెలంగాణ సాధించిన సాధకులందరినీ అవమానపరిచే విధంగా తెలంగాణ విభజనను పాకిస్థాన్‌తో పోల్చుతూ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా నిండు పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మండిపడ్డారు.కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను అవమానపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గమని అంజన్ కుమార్ తో పాటు పలువురు నాయకులు మండిపడ్డారు.తేజస్వి సూర్య వెంటనే క్షమాపణలు చెప్పకపోతే ఆయనపై దేశద్రోహం కేసు పెట్టాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు"ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ ప్రభాకర్, పర్వత మల్లేశం, ఇమ్రాన్, వీర దేవేందర్, హైమద్ అలీ, హాజీ,నిహాల్, వంగల విద్యాసాగర్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుంభాల రాజకుమార్, గడప శ్రీనివాస్, అమీర్,ములకల కవిత, హస్త పురం తిరుమల, స్వప్నశ్రీ, జ్యోతి రెడ్డి,లాయికు, ఊకంటి రవీందర్ రెడ్డి, బషీరుద్దీన్,మాజీద్ అలీ ఖాన్, కర్రె పావని, , వసీం, కిరణ్ రెడ్డి,పాషా, మెతుకు కాంతయ్య,సుధాకర్ నాయక్,కరీం,కోలగాని అనిల్, సుదర్శన్,కన్నయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సిందే

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 17:** హుజరాబాద్ లో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ కం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను వెంటనే రద్దు చేయాలని, లేకుంటే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వం తనను బ్లాక్ మెయిల్ చేస్తోందని, కొంతమంది ప్రభుత్వంలో పెద్దలు తనను సంప్రదించారని, డంపింగ్ యార్డ్ నిర్మాణానికి సహకరించాలని ఒత్తిడి తెస్తున్నారని, తనపై ఉన్న పాత కేసులను మళ్లీ బయటికి తీస్తామని.. సి బి సి ఐ డి విచారణ చేయిస్తామని, అరెస్టు చేయిస్తామని బెదిరిస్తున్నారని, తాను ఇలాంటి బెదిరింపులకు తలగేది లేదని, అవసరమైతే జైలుకైనా వెళ్తాను.. కానీ డంపింగ్ యార్డ్ ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోను అని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ డంపింగ్ యార్డు ఎందుకు గళమెత్తడం లేదని ప్రశ్నించారు. హుజురాబాద్ ప్రజలు బండి సంజయ్ కి ఓట్లు వేయలేదా? ఈటల రాజేందర్ ను చాలాసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి రాజకీయ బిక్షపెట్టలేదా? అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోనని, కరీంనగర్ వరంగల్ జిల్లాల నుండి ఇక్కడికి చెత్తను ఎలా తరలిస్తారని, అన్ని గ్రామాల ప్రజలు దీనిపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కొంతమంది డంపింగ్ యార్డ్ అద్భుతమని అంటున్నారని.. అయితే డంపింగ్ యార్డ్ ను కొడంగల్ లో పెట్టించి.. అక్కడి పరిశ్రమలు ఇక్కడ స్థాపించాలని కౌశిక్ డిమాండ్ చేశారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో

**మొదటి పేజీ తరుహాయి...**రాజనీతిఘ్నుడని కొనియాడారు. వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మరియు ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని విద్యార్థులకు ఎన్నో విధాలుగా సేవలను అందించి ఉత్తమమైన స్థానాలలో స్థిరపరచి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు వారు చేసిన సేవలకు మరియు రూపొందించిన పథకాలకు భారతదేశ ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించి మరియు వారి జన్మదిన ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని వారు చెప్పారు. వివిధ కళాశాలల్లో ప్రొఫెసర్ గా పనిచేసి విద్యాజీవితం ప్రాముఖ్యతను మాటల ద్వారా తెలిపి విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడంలో విజయవంతులైనారని చెప్పవచ్చు.

# రోడ్డు భద్రత - సామాజిక బాధ్యత

**మొదటి పేజీ తరువాయి...** అనేది ప్యాంటుకు బెల్టు పెట్టుకున్నంత సహజంగా అలవరచుకోవాలని కోరారు.?సీట్ బెల్ట్ తప్పనిసరి: ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే అందరూ సీట్ బెల్ట్ ధరించాలి. సీట్ బెల్ట్ పెట్టుకుంటేనే ప్రమాద సమయంలో ఎయిర్ బ్యాగులు తెరుచుకుంటాయని, ప్రయాణికులు వాహనం వెలుపల పడకుండా రక్షణ లభిస్తుందని వివరించారు.

**తప్పిదాల నియంత్రణ:** మద్యం సేవించి వాహనం నడపడం , రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, ఓవర్ కాన్ఫిడెన్స్‌తో డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్నాయని ఉదాహరణలతో వివరించారు.డిఫెన్సివ్ డ్రైవింగ్: వాహనదారులు ఎల్లప్పుడూ పరిసరాలను గమనిస్తూ 'డిఫెన్సివ్ డ్రైవింగ్' చేయాలని, ముఖ్యంగా స్కూళ్లు, గ్రామాల జంక్షన్ల వద్ద వేగాన్ని తగ్గించాలని సూచించారు. పాదాచారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, వారు ఎల్లప్పుడూ వాహనాలు వచ్చే ఎదురు దిశలో నడవాలని తెలిపారు. చివరగా, మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ వచ్చిన తర్వాతే పిల్లలకు వాహనాలు ఇవ్వాలని, విద్యార్థులు కూడా బైకుల కోసం తల్లిదండ్రులపై ఒత్తిడి తేవద్దని కోరారు. 'అరైవ్ అలైవ్' సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి రోడ్డు ప్రమాద రహిత తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరైవ్ - అలైవ్ కి సంబందించిన స్కై బెలూన్ డీజీపీ ఆవిష్కరించారు. అదేవిధంగా పోస్టర్ మరియు అరైవ్ - అలైవ్ పాట సీడీని ఆవిష్కరించారు. హెల్మెట్ పంపిణి చేసారు. కరీంనగర్ పోలీసుల తరుపున ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చాలా విజయ వంతంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రహవీర్ ,రోడ్డు ప్రమాద బాధితులకు ఉచిత వైద్యం , హిట్ అండ్ రన్ కేసుల్లో ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలు ప్రజల్లో అవగాహనా కల్పించే అవసరముందన్నారు. అందుకుగాను మండల స్థాయిల్లో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ అరైవ్ - అలైవ్ కార్యక్రమం అనేది తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి గారి మానసపుత్రిక అన్నారు. గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కార్యక్రమం జనవరి , ఫిబ్రవరి, మార్చి నెలలో మూడు దశల్లో విజయవంతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం కరీంనగర్ లో ఇప్పటివరకు 600 వరకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అన్ని రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు , సీపీఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ డ్రిల్ పై శిక్షణ అందించామన్నారు. అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా గుర్తించి ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు నివారణ చర్యలు చేపట్టామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ మూడు నెలల్లో 16 శాతం రోడ్డు ప్రమాద మరణాలు తగ్గించగలిగామన్నారు. మరింత శ్రమించి ప్రజల్లో చైతన్యం కలిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని, డి ఎం హెచ్ ఓ వెంకటరమణ , ఎం వి ఐ చక్రవర్తి , ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ తో పాటు ఇతర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి....** అన్నారు. జగిత్యాల మండలం లక్ష్మీపూర్ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని, బక్సెట్ బాల్ కోర్టును మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో అసమానతలు తొలగిపోతాయని విభావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో జూన్ లో స్కూల్స్ ప్రారంభానికి ముందు విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు పుస్తకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం చెల్ గల్ లోని ప్రభుత్వ భూమిని అప్పగించడానికి తనవంతుగా సహకరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. వైద్య వృత్తిలో ఉన్నప్పటికీ ప్రజా సేవ చేయాలని సంకల్పంతో నియోజకవర్గ అభివృద్ధిపై ముందుకు సాగుతున్నారని మంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 119 మంది శాసనసభ్యులు 17 మంది విద్యావంతులైన డాక్టర్లు ఎమ్మెల్యేలుగా ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాడిన ప్రజా ప్రభుత్వంలో విద్యకిస్తున్న ప్రాధాన్యంతో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య పెరిగిందని ఇందుకు అనుగుణంగా అదనపు తరగతి గదుల నిర్మాణం చె యాల్సిన పరిస్థితి వచ్చిందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి అంచనాలు తయారుచేసి పంపించాలని మంత్రి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు మంత్రి అభినందించారు.

**సీడ్ ప్లాంట్ తో సహకరించండి..**

జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామంలో ఏర్పాటు చేయవలసిన సీడ్ ప్లాంట్ నిర్మాణం పూర్తి అవ్వడానికి సహకరించాలి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు. లక్ష్మీపురం గ్రామం ఐక్యతకు మారు పేరని ఎమ్మెల్యే అన్నారు. సీజన్ కు అనుకూలంగా పంటలు పండిస్తూ ఊరు పేరుకు తగ్గట్టు రాణిస్తున్నారని ఎమ్మెల్యే గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కవితతో పాటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మరియు మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

మొక్కజొన్న రైతులకు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు కల్పించాలని ప్రభుత్వం తరపున మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసర గ్రామాల రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

# ప్రమాద సమయంలో...

**మొదటి పేజీ తరువాయి...** సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రమాదాలు జరిగినప్పుడు సమయానికి ప్రథమ చికిత్స అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందిస్తే అనేక ప్రాణాలను రక్షించవచ్చని చెప్పారు. ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించి ఆసుపత్రికి తరలించడం అత్యంత ముఖ్యమని సూచించారు. సోషల్ మీడియాలో చూసి సరైన అవగాహన లేకుండా సిపిఆర్, ప్రథమ చికిత్స చేయడం వల్ల మరింత ప్రమాదం సంభవించే అవకాశముందని, అందుకే శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా గ్రామస్థాయిలో సిపిఆర్, ప్రాథమిక చికిత్స శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను అవసరమైన సమయంలో వినియోగించి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను ప్రోత్సహించేం దుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రహ్ వీర్" పథకం ద్వారా రూ.25,000 నగదు పారితోషకంతో పాటు ప్రశంసా పత్రం అందజేయ బడుతుందని ఎస్పీ తెలిపారు. ప్రమాదం జరిగిన తొలి గంట "గోల్డెన్ అవర్"లో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే ప్రాణాలను రక్షించవచ్చున్నారు. పోలీస్ కేసుల భయం కారణంగా కొందరు సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని, గుడ్ సమారిటన్ చట్టం ప్రకారం సహా యం చేసిన వారికి ఎలాంటి చట్టపం్మైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చే శారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం ఇచ్చి, గాయ పడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

## వలస జీవిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 17:** గల్ఫ్‌లో అనారోగ్యంతో బాధపడుతు స్వగ్రామమైన పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండలానికి విచ్చేసిన వలస జీవి మొహమ్మద్ షాహద్ ఖాన్ ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాత్రి పరామర్శించారు.కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ షౌకత్ అన్నయ్యను అయినా మహమ్మద్ షాహిద్ సౌదీ అరేబియా నుండి ఇంటికి రాగా అక్కడ 20 రోజుల పాటు ఆస్పత్రిలో ఉండి అనంతరం తన గ్రామమైన కమాన్ పూర్ కు రాగ విషయం తెలుసుకున్న తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు షాహిద్ ఖాన్ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి కమాన్ పూర్ గౌడ సంఘం అధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ అనావేణి లక్ష్మీరాజం కోలాటి శివ మల్యాల చిన్న తిరుపతి బోనాల సత్యం మహమ్మద్ అప్సర్ మహమ్మద్ తాజ్ మహమ్మద్ జావిద్ రాజేష్ సామ్రాట్ జాకీర్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ఏర్పాటు



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఏప్రిల్ 17:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూరులో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు ముంజ స్వాతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.అలుగునూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు మరియు ప్రయాణికుల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ముంజ శ్రీకాంత్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి స్వామి రెడ్డి,గోపు మల్లారెడ్డి,కంది లక్ష్మీనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, ముంజ రాములు, పురంశెట్టి అనోహర్,సింగం శ్రీనివాస్, గూడ కనకయ్య,తాళ్ళపెల్లి ప్రశాంత్,పడాల రమేష్,కుంభాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ విద్యార్థికి సన్మానం




**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యలయం అవరణం లో అల్లపు నవిత ఎంపిసి ఇంటర్మీడియట్ మెదటీ సవత్సరం లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినందుకు శుక్రవారం గ్రామ సర్పంచ్ తోట రమేష్ శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటి పుష్ప, వార్డు సభ్యులు రెడ్డబోయిన నవ్య, చిట్యాల లక్ష్మి, గ్రామ గంగనర్సయ్య, కుడుముల వెంకటస్వామి, ఎల్లా శ్రీనివాస్, తోకల సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,నాయకులు సింగని మారుతి, భూమేష్ ,రమేష్ ,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో పిల్లల్లో మానసిక వికాసం పెంపొందుతుంది

**-సిడిపిఓ మమత**
**మూడవ వార్డులో**
**పోషణ్ పక్వాడ్**



జగిత్యాల : పిల్లల్లో ఆటల ద్వారా మానసిక వికాసం పెంపందుతుందని జగిత్యాల ఐసీడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మమత అన్నారు.పోషణ పక్వాడ్ లో భాగంగా ఈ సి సి ఈ పై అవగాహన జగిత్యాల పట్టణం 3 వార్డోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం జరిగింది.చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ రాగులు ప్రదీప్ అధ్యక్షతన జగిత్యాల ఐ సిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మమత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి డి పి ఓ మమత మాట్లాడుతూ ఎర్లీ చైల్డ్ వుడ్ కేర్ ఎడ్యుకేషన్ లో భాగంగా పిల్లలకు ఆట, పాట లతో కూడా విద్య ద్వారా పిల్లలు యొక్క శారీరక మార్పు జరుతుందాన్నారు. చిన్నప్పటినుండే మంచి అలవాట్లు నేర్పించడం,ఆటల ద్వారా పిల్లలు చిన్న కండరాలు, పెద్ద కాండరాల అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఆటలద్వారా పిల్లలలో మానసిక వికాసం జరుగుతుందని మమత వివరించారు.అభివృద్ధి మైలు రాళ్లు బిడ్డ పుట్టినప్పటి నుండి ప్రతి నెల బిడ్డ యొక్క శారీరకంగా నెల నెల బిడ్డ పాకడం నుండి తనకు తాను నిల్చొని నడిచే వరకు ఎలా అభివృద్ధి జరుగుతుంది, గుర్తించడం లోపాలను తొందరగా గుర్తించి దానికి తగిన విధంగా ట్రీట్మెంట్ ఇప్పించడం గురించి తల్లిదండ్రులు అవగాహనా కల్పించారు.గర్భిణీ, బాలింత లు తీసుకోవాల్సిన పౌష్టికహారం గురించి వివరించారు. వార్డు కౌన్సిలర్ ప్రదీప్ మాట్లాడుతూ పిల్లల కి మొబైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, తల్లులు, పిల్లలు సరైన సమాతుల ఆహారం తీసుకోవాలన్నారు.అంగన్వాడీ సేవలు అందరూ వినియోగించుకొని, పిల్లలను అంగన్వాడీ సెంటర్ కి పంపాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ కవితరాణి, అంగన్వాడీ టీచర్ పవిత్ర, జ్యోతి, ఏఎన్ఎం మాదేషి శిరీష ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి అడ్లూరికి కోటేశుని కళ్యాణ ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరితీర శ్రీ కోటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 20 నుండి 22వరకు జరుగు పార్వతి పరమేశ్వరుల కళ్యాణ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆలయకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మపురి క్యాంప్ ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ కోటేశ్వరస్వామి కళ్యాణోత్సవ గోడపత్రికను మంత్రి అడ్లూరి చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఆలయనిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్(17):** విద్యుత్ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని ఇబ్రహీంపట్నం మండల విధ్యుత్ శాఖ ఎఇ సతీష్ శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మండలం లోని మాట్లాడుతూ గోదుర్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల దృశ్య శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యహ్నం 12:00 గంట ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని,సబ్‌స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఎఇ సుచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడ సదుపాయాలు కల్పించాలి



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 17:** తెలంగాణ రాష్ట్రంలో వీస్తున్న వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా తగిన సదుపాయాలు కల్పించాలని ఎండపల్లి మండల బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నిలువ నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు చేయాలని, తగినంత టార్పాలిన్ కవర్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని, రైతులు హమాలీలు వడదెబ్బకు గురికాకుండా చల్లని తాగునీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండల తీవ్రత వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్య తూకం రోజు ఉదయం 11 లోపు తర్వాత సాయంత్రం 4 గంటల తర్వాత వేయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తాకిడికి రైతులు వేచి చూడకుండా కేంద్రాల నిర్వహకులు కొనుగోలు టోకెన్ విధానం పారదర్శకంగా నిర్వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో రైతులు వడదెబ్బకు గురైతే ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

## వర్షకొండలో నేత్ర వైద్య శిబిరం




**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో శుక్రవారం మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు వేల్మూల శ్రీనివాసరావు అద్వర్యం లో గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యలయం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కంటి డాక్టర్ ప్రభాకర్ కంటి పరీక్షలు చేశారు. నేత్ర వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్ష నిర్వహించి కంటి ఆపరేషన్ కోసం రేకుర్తికి పంపారు.అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షకొండ గ్రామంలో ఐ క్యాంపు తో 12. వ ఐ క్యాంపు నిర్వహించినట్ల మెట్ పల్లి పట్టణము, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ,మెట్ పల్లి మండల గ్రామాలలో కలిపి లయన్స్ క్లబ్ సభ్యుల అందరి సహకారంతో క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ లో మండల గ్రామాలలో లయన్స్ సేవలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ నిర్ధారణ సేవా కార్యక్రమం, గుండె సంబంధించిన పరీక్ష ఉచిత వైద్య శిబిరం, ఏర్పాటు చేయడం జరిగిందని ఇటువంటి సేవా కార్యక్రమం లయన్స్ క్లబ్ ముందుంటుం దని అన్నారు.క్లబ్ సెక్రటరీ సురకంటి జై పాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పోషణ పక్షం కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (17):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యలయం లో అంగన్వాడి కేంద్రాల అధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం శుక్రవారం జరిగింది.మిల్లెట్స్ చిరుధాన్యాలు మొలకెత్తిన విత్తనాలు స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని అంగన్వాడీ టిచర్ లు కుమారం మాదవి,పుప్పాల రమ్య లు మహిళలకు సుచించారు. ఎంఎల్ హెచ్ పి రమ్య మాట్లాడుతు ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని,ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారన్నారు. పిల్లల ఎదుగుదల లో కుటుంబ సభ్యుల పాత్రను వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తరి రామనుజం,కార్యదర్శి గుడురు శ్రీకాంత్, ఎఎన్ ఎం సుజాత, విఓ లవణ్య,ఆశ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్‌లో భాగంగా తనిఖీలు ముమ్మరం



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 17:** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ₹ాతీతీఅజవ ₹ాశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండలం రాజారాంపల్లి ప్రధాన కూడలి వద్ద పోలీసులు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. రాం నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై పీ.ఉదయ్ కుమార్ తనిఖీలు చేపట్టినారు... ఈ తనిఖీలలో ద్విచక్ర వాహనదారులు, కార్లు మరియు ఇతర వాహనాలను ఆపి అవసరమైన పత్రాలు పరిశీలించారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై ప్రత్యేకంగా తనిఖీ చేశారు.టాఫిక్ నియమాలు పాటించకపోతే ప్రమాదాలు జరుగుతాయని పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

## నేడు జగిత్యాలకు కేటిఆర్, హరీష్ రావు రాక

### -కేసిఆర్ సభ ఏర్పాట్లను పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఈనెల 20న జరిగే కేసిఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి హరీషారావులు నేడు జగిత్యాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులతో కలసి కేసిఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేయనున్నారు. అయితే ఇప్పటికే జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో కేసిఆర్ బహిరంగసభఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్ రెడ్డి, సభ ఇన్చార్జిలు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు సభ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

## ఘనంగా విజ్ఞాన్ కిడ్స్ పాఠశాల వార్షికోత్సవం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం విజ్ఞాన్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవం తో పాటు గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను అందజేశారు.విద్యతోపాటు విద్యార్థులను సాంస్కృతిక, సామాజిక రంగాల్లో తీర్చిది ద్దడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ దోరిశెట్టి మల్లేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బందెల రమేష్, కారుకూరి శరణ్య,ఎర్రోళ్ల సతీష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్‌డీఓకు వినతి పత్రం



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 17 :** కోరుట్ల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు గెజిటెడ్ అధికారులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి తరపున శుక్రవారం కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్‌డీఓకు వినతి పత్రం సమర్పించారుఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రెండవ పీఆర్సీని 51 శాతం ఫిట్‌మెంట్‌తో తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు ఉపాధ్యాయుల కోసం హెల్త్ స్కీమ్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు అలాగే పదమూడు వేలకుపైగా ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలని తెలిపారు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ జూూను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ ౹ూూను అమలు చేయాలని అలాగే ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ డిమాండ్ల సాధన కోసం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడిచిపెట్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించాలని కోరారు ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు కుమార స్వామి టీఎన్జీవో కోరుట్ల అధ్యక్షులు సంపత్ ప్రధాన కార్యదర్శి నునావత్ రాజు టి.జి.యు.యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు జి.పి.ఓ జిల్లా అధ్యక్షుడు రాకేష్ రుద్రమాణిక్యం ట్రెజరీ అధికారి లావణ్య ఏఈ షిరాజ్ ప్రభు అబ్దుల్ వాజిద్ నవీన్ పూర్ణచందర్ సర్తాజ్ దామోదర్ రాజేష్ వినోద్ నారాయణ రత్నాకర్ సృజన్ నగేష్ శ్యామ్ గోపి వైశాలి అనూష గంగాధర్ మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవితవ్యానికి పునాదులు ఉపాధ్యాయులు

### 28 మంది విద్యార్థినులకు సుకన్య యోజన ఖాతాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17.**జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాషిగామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 28 మంది బాలికల కుఉపాధ్యాయులు సంపత్ కుమార్, మహేష్ లు స్వతహాగా 7,500 రూ,లు విలువగల సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరిపించి శుక్రవారం అర్హత పత్రాలను అందించి ఉదారత చాటుకోవడంతో వెల్గటూర్ మండల తహశీల్దార్ శేఖర్ వారిని అభినందించారు. పాశిగామ పాఠశాల ఉపాధ్యాయులు వినూతన కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, ప్రాథమిక దశలోనే విద్యార్థుల కు ఆర్థిక భద్రత కలిగించే విధంగా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన విద్యార్థులకు స్వంత డబ్బులు వెచ్చించి ఉపాధి పొందేలా ప్రోత్సహించడం హర్షనీయమన్నారు. మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులకు వెళ్ళేటప్పుడు ఈ పొదుపు ఖాతాలు ఉపయోగ పడతాయనిపేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర మహిళలదేనని, సామాజిక బాధ్యతగా పాఠశాలలో చదివే విద్యార్థుల కు సుకన్య ఉపాధి ఖాతాల ద్వారా విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక వనరులు ఉపయోగపడేవిదంగా తమవంతు సహకారం అందించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ఉపాధ్యాయులను సబ్ పోస్ట్ మాస్టర్, గ్రామ పాలకవర్గం అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్, మండల విద్యా ధికారి సర్పంచ్ కాంద్రపు శిరీష, ఉపసర్పంచ్ భూమయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర

**-రెండు ఏళ్లుగా లేని పనులు ఇప్పుడే గుర్తొచ్చాయా?**

**-నేషనల్ హైవేను తవ్వడం దుర్మార్గం**

**-కేసీఆర్ సభకు ప్రజలు రాకుండా రోడ్లు కట్ చేస్తారా?**

**-వెంటనే డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయకపోతే కోర్టుకు వెళ్తాం**

**-మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** ఈ నెల 20న జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల బహిరంగ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అత్యంత నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. జగిత్యాల పట్టణ శివార్లలో నేషనల్ హైవే (ఎన్హెచ్-63) పై రోడ్డును తవ్వి పనులు చేపట్టిన ప్రాంతాన్ని బిఆర్ఎస్ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉందని, ఆర్మూర్ బాల్కొండ, కోరుట్ల, మెట్పల్లి వైపు నుంచి వచ్చే ప్రజలు, పార్టీ కార్యకర్తలు సభకు రాకుండా అడ్డుకోవడానికే ఉద్దేశపూర్వకంగా ఈ ప్రధాన రహదారిని తవ్వేయడం జరిగిందని ఆరోపించారు. పనులు ప్రారంభం కాకముందు నాలుగైదు రోజుల ముందుగానే జిల్లా పార్టీ ప్రెసిడెంట్ విద్యాసాగర్ రావు డైవర్షన్ రోడ్ ఏర్పాటు చేసిన తర్వాతనే రోడ్ కట్ చేయాలని కోరినా కూడా కుట్రపూరితంగా రోడ్డు మొత్తం కట్ చేశారన్నారు. ఇక్కడ బ్రిడ్జి పనులు మంజూరై రెండేళ్లు కావస్తోందని, అప్పటి నుంచి పనులు చేయకుండా, సరిగ్గా కేసీఆర్ సభకు రెండు రోజుల ముందే రోడ్డు కట్ చేయడం వెనుక ఉన్న దురుద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఇది జగిత్యాల ఎమ్మెల్యే సంకుచిత స్వభావానికి నిదర్శనమన్నారు. ఒక సివిల్ ఇంజనీర్, మాజీ ఆర్ అండ్ బీ మంత్రిగా తనకు ఉన్న అనుభవంతో మాట్లాడుతున్నానని నేషనల్ హైవేపై పనులు చేసేటప్పుడు ముందుగా ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలనే కనీస నిబంధన ఉందని, కానీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తెలిసి కూడా కనీసం డైవర్షన్ ఇవ్వకుండా రోడ్డును పూర్తిగా మూసివేయడం దుర్మార్గమని విమరి ంచారు. సభ సంగతి పక్కన పెడితే, జగిత్యాల నియోజకవర్గ ప్రజలు తమ దైనందిన పనుల కోసం పట్టణానికి రావాలంటే కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో మాట్లాడుతూ, వెంటనే ఇక్కడ డైవర్షన్ రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలకు మరియు ట్రాఫిక్కు ఆటంకం కలిగిస్తున్నందుకు ఆర్ అండ్ బీ శాఖ పై, సంబంధిత అధికారులపై న్యాయస్థానంలో కేసు వేస్తామని హెచ్చరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్కు కేసీఆర్ టికెట్ ఇచ్చి గెలిపిస్తే, ప్రస్తుతం ఆయన సభనే అడ్డుకోవాలని చూడటం అవివేకమని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా జగిత్యాల సభను లక్షలాది మందితో విజయవంతం చేసి తీరుతామని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుతాం

**-రాష్ట్రంలో మహిళలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్న సీఎం.**
**-రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-జగిత్యాల జిల్లాలో అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల సమయంలో అంగన్ వాడి టీచర్లకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని అంగన్ వాడి టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో తొలి రోజు రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకివ్వడం, స్వయం ఉపాధి కోసం పెట్రోల్ బంక్ లో ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అన్నారు. అంగన్ వాడి టీచర్లు తల్లి బిడ్డల క్షేమం కోసం పనిచేయాలని మంత్రి కోరారు. ప్రస్తుతం అంగన్వాడి సేవలను ఆన్లైన్ ద్వారా అందించడానికి ప్రభుత్వం అంగన్ వాడి టీచర్లను సెల్ ఫోన్లు అందిస్తుందని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అంగన్ వాడిలు తీసుకోవాలని మంత్రి కోరారు. జగిత్యాల జిల్లాలోని అంగన్ వాడి టీచర్లకు త్వరలో కంటి పరీక్షలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి.




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 17:** టిజిఈజెఏసి రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం టిజిఈజెఏసి జగిత్యాల జిల్లా పక్షాన జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, క్లాస్ ఫోర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొని జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సమస్యలలను పరిష్కరించాలని కోరారు. అనంతరం టిజిఈజెఏసి జగిత్యాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## డిలిమిటేషన్ లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** డిలిమిటేషన్లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా దివ్యాంగుల సంఘ ఉపాధ్యక్షుడు అసర్ మహమ్మద్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో డిలిమిటేషన్ ద్వారా లోక్సభస్థానాలు 850కి పెరిగే అవకాశం ఉందని, ఇందులో 5 శాతం సుమారు 42 సీట్లను దివ్యాంగులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 190 పెరిగి అవకాశం ఉందని అందులో 9 సీట్లు దివ్యాంగులకు కేటాయించాలన్నారు. దివ్యాంగులకు డీలిమిటేషన్లో రిజర్వేషన్ కల్పిస్తే వారికి సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు.

# ఎంపీ తేజస్వి సూర్య ని భర్తరఫ్ చేయాలి

### ఎంపీ తేజస్వి సూర్యని భర్తరఫ్ చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 17:** రాజకీయాల మధ్యలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను అపహాస్యం చేసేలా వ్యాఖ్యలు చేసిన ఎంపీ తేజస్వి సూర్య ను పదవి నుంచి తక్షణమే భర్తరఫ్ చెయ్యాలని తెలంగాణవాది, ఉద్యమకారుడు, జానపద కలకారుడు మోరపల్లి ప్రదీప్ కుమార్ భారత ప్రభుత్వంను డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజం, తెలంగాణా తల్లీ క్షోభించేలా ఒక ఎంపీ స్థాయిలో ఉన్న వ్యక్తి వ్యాఖ్యలు చేయడం విచారకరం అన్నారు. దేశ భవిష్యత్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొరకు పాటుపడే ప్రజాప్రతినిధుల సభలో ఇలాంటి అజ్ఞని ఉండడం దురదృష్టకరం అన్నారు. 1200 మంది ఆత్మబలిదానాలు, నాలుగు కోట్ల తెలంగాణా సమాజం ఏకతాటిపైకి వచ్చి పోరాడి సాధించుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని భారత్ - పాక్ విభజనతో పోల్చడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వయం పాలనలో పదేళ్లు గడిచి, దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణా రాష్ట్రంపై ఇంకా అక్కసు వెళ్ళగక్కడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. తేజస్వి సూర్య తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని, ఉద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేసి, వక్రీకరించారని బుకయించడం సరికాదన్నారు. ఆయనను తక్షణమే ఎంపీ పదవి నుంచి భర్తరఫ్ చేయడంతో పాటుగా, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసినందుకు గాను ఆయన్ని భవిష్యత్ లో ఏ పదవికి పోటీ చేయకుండా అనర్హత వెయ్యాలని భారత ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై గానీ, తెలంగాణ సమాజం పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

## కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలి

### -ధర్మపురి ఇన్చార్జి తక్కళ్లపల్లి రవీందర్రావు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 17 :** ఈనెల 20న జగిత్యాలలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ తక్కల్లపల్లి రవీందర్రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. గొల్లపల్లి మండలంలోని బిఆర్ఎస్ నాయకులకు సన్నాహాక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టే అంశాలను వివరించారు. అడ్డగోలు హామీలతో పదవిలోకి వచ్చిన ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. జగిత్యాల టైగర్ తాటిపర్తి జీవన్ రెడ్డి బిఆర్ఎస్లో చేరడం శుభ పరిణామమని పేర్కొన్నారు. జగిత్యాల జనగర్జన సభకు ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వేలాది తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం

**-గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాగితాలకు పరిమితమైన ప్రభుత్వం..**
**-పూర్తిస్థాయి వసతులతో అందుబాటులోకి లక్ష్మీనరసింహస్వామి సదన్**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 17:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాగితాలకు పరిమితమైన ప్రభుత్వమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ సదన్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రూ.5 కోట్ల అంచనాలతో ప్రారంభించిన శ్రీ లక్ష్మీనరసింహ సదన్ నిర్మాణానికి గత ప్రభుత్వం కేవలం కోటి రూపాయలు మాత్రమే నిధులు విడుదల చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మి నరసింహ సదన్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చొరవతో నిధులు విడుదల చేయించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. కోటి విడుదల చేసే తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే శ్రీ లక్ష్మీనరసింహ సదన్ ను అందుబాటులోకి తీసుకురావడానికి రూ. 2.24కోట్లు విడుదల చేయించినట్లు మంత్రి తెలిపారు. కొత్తగా నిర్మించిన గదుల్లో ఫర్నిచర్ కోరకు రూపాయలు కోటి వరకు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దైవదర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆరు వీఐపీ గదులతో పాటు సామాన్య భక్తుల కోసం 60 గదులు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు మంత్రి వివరించారు. శ్రీ లక్ష్మీ నరసింహ సదన్ మరింత ఆకర్షణీయంగా కనిపించడానికి అధికారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ పలు సూచనలు చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సదన్ పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ నియమించి పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు వారంలో ఒకసారి సదన్ ను సందర్శించి పరిసరాల పరిశుభ్రత మౌలిక సదుపాయాల మెరుగుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేముల రాజేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, చిపిరిశెట్టి రాజేష్,ఒజ్జల లక్ష్మణ్, కొమిరెల్లి పవన్, నాయకులు అశెట్టి శ్రీనివాస్, విరవేణి కొమురయ్య, రవి,సుముఖ్, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ధర్మపురి మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 17:** ధర్మపురి మున్సిపల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం నిత్యవసర సరుకులు మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి పంపిణీ చేశారు. కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ బాలే గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంకెనపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పితాంబర్ రావు.



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకెనపల్లి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మిరియాల పితాంబర్ రావు ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ తెలిపారు. ప్రధాన కార్య దర్శిగా చింతకుంట్ల రవివర్మ ఎన్నికయ్యారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి,కేవలం వారి అభివృద్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయేకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని కాంగ్రెస్ ఫైఫల్యా లను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,మాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ జేఏసీ పోరుబాట



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 17:** ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ఎంప్లాయిస్ జేఏ సీ పోరుబాట పట్టిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసోసియేషన్ కా ర్యాలయంలో వారు విలేకరుల తో మాట్లాడారు. కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కిమును రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కిమును అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారుల, కార్మిక,పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యోగుల ధీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టామని,అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లతకు టీ ఈ జేఏ సీ జిల్లా చైర్మన్ ఎం. నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యోగులకు 2వ పి ఆర్ సీ అమలు కోసం వేసిన శివశంకర్ కమిటీ నివేదిక తెప్పించుకుని 51 శాతం ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని,13 వేల పై చిలుకు ఉన్న పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏకమొత్తంలో వెంటనే విడుదల చేయాలన్నారు.ఉద్యోగుల హెల్త్ ఎంప్లాయిస్ స్కిమును అమలు చేయడంతో పాటు ఉద్యోగులకు సంబందించి ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయం లో నిరసన ప్రదర్శన చెపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గౌరి శెట్టి విశ్వ నాతం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, పి. అశోక్ రావు,ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివనందం, మెట్ పల్లి అధ్యక్షులు కే. మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,, సయ్యద్ యూసుఫ్, ఎక్బల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కమిటీ అధ్యక్షునిగా షబ్బీర్

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 17 :** ధర్మపురి ముస్లిం కమిటి అధ్యక్ష ఎన్నికలు శుక్రవారం పట్టణంలోని మసీదుల్లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 358 ఓట్లు పోల్ కాగా మహమ్మద్ షబ్బీర్ కు 224 ఓట్లు, షేక్ జైనోద్దీన్కు 132 ఓట్లు రాగా, షబ్బీర్ 92 ఓట్ల మెజార్టీతో ఎన్నికల కమిటి సభ్యులు ప్రకటించారు. నూతనంగా ముస్లిం కమిటి అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ షబ్బీర్కు పట్టణ నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అనాథలైన చిన్నారులకు చేయూత

**-విద్య వైద్యానికి చేరదీసిన వన్ హాస్పిటల్ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి**



**చురకలు విలేకరి, చొప్పదండి, ఏప్రిల్ 17:** చొప్పదండి మండలం చాకుంట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు కోల్పోయి అనాథలైన ఇద్దరు బాలురలను చేరదీసి వారికి పూర్తిస్థాయిలో విద్య, వైద్యం అందించి ఆదుకోవడానికి దత్తత తీసుకున్నట్లు కరీంనగర్ వన్ హాస్పిటల్ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి తెలిపారు, వివరాలలోకి వెళితే..చాకుంటా గ్రామంలో ఐలవేణి తిరుపతి లావణ్యల దంపతులకు ఆదిత్య(12) శ్రీనివాస్ ( 9) ఇద్దరు కుమారులు ఉన్నారు, గత మూడేళ్ల క్రితమే లావణ్య కిడ్నీలు చెడిపోయి మృతి చెందగా, ఆరు రోజుల క్రితం తండ్రి తిరుపతి కూడా అనారోగ్యంతో హఠాన్మరణం చెందారు, దీంతో వారి కుమారులు అనాథలయ్యారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్లకు నా అంటూ ఎవరు రక్తసంబంధీకులు లేకపోవడంతో ఏకాకిలయ్యాయి. తల్లిదండ్రులు కోల్పోయి తాతమ్మలు కూడా లేక అనాథలై అపర్ణ హస్తం కోసం ఎదురుచూస్తున్న వీరి గాథను తెలుసుకున్న కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి శుక్రవారం చాకుంట గ్రామశీలో అనాథ బాలలు ఉంటున్న పూరింటికి వెళ్లి వారిని పరామర్శించారు, ఈ సందర్భంగా సోదరులను అక్కున చేర్చుకుని అధైర్యపడవద్దని వారిద్దరికీ ధైర్యంగా ఉండాలని సూచించారు, ఈ సందర్భంగా అనాథ స్థితిలో అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో వైద్యులు మహేష్ రెడ్డి స్పందించి ఇద్దరు బాలలను పూర్తిస్థాయిలో విద్య పరంగా, వైద్యం అందించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు, కాగా వైద్యులు మహేష్ రెడ్డి చిన్నారులను చేర తీసుకొని మానవతా దృక్పథంతో వారి విద్యా వైద్య బాగోగులకు బాధ్యతలు స్వీకరించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు సాధారణ అవసరాలకు గాను నగదు సహాయాన్ని కూడా అందించారు, కార్యక్రమంలో సర్పంచ్ పురం రాజేశం మాధవి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, సురేష్, పొద్దుపొడుపు శంకర్ తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిప్పులకుంపటిలా మండుతున్న ఎండలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17.:** రాష్ట్రం బాణుడి ప్రతాపానికి నిప్పుల కొలిమిలా మారింది. రోజు రోజుకు ఎండలు తీవ్రం కావడంతో వేడిమి, ఉక్కపోత తట్టుకోలేక బయటకు వెళ్లాలంటే జంకుతున్న పరిస్థితి ఎన్నడూ లేనంతగా ఈ వేసవిలో వింత వాతావ రణం నెలకొనడం, ఒక ప్రక్కఈ నెల ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు నేల మీద 70% అతినీల లోహిత సూర్యకి రణాలు ప్రసరిస్తా యనిఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదని ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారిచేసినట్లు ప్రసారమాద్యమాల్లో ప్రకటలు చక్కర్లు కొట్టడంతో ప్రజలు తీవ్ర భయాందోళన గురౌతున్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ పరిసర ప్రాంతాల్లో 41నుండి 43డిగ్రీల ఊష్ణగ్రతలు నమోదయిన ట్లు,చుట్టూ పక్క జిల్లాల్లో మరింత ఎక్కువగా ఎండతీవ్రతలు నమోదై నట్లు తెలుస్తుంది.ఉదయం10 గంట ల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు బయట తిరగడానికి సాహసించక పోవడంతో రహదారు లు కాలీగాదర్శనమిన్తున్నాయి. జనం ఎండలకు బయటకు రాకపోవడంతో వ్యాపారులు సైతం దుఖానాలు మూసి వేసి తిరిగి సాయంత్రం తెరుస్తున్నారు.ఈ ఎండలకు అకస్మాత్తుగా అస్వస్థత కలిగే అవకాశం ఉండడంతో ఇలాంటి పరిస్థితి ఎదురైతే సమీప డాక్టర్ను సంప్రదించా లని,గాలి సరిగా వచ్చేలా గదులతలు పులుతెరిచి ఉంచాలని, పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువ గా తీసుకోవాలని సూచిస్తున్నారు. చాలా వరకు ప్రజలు ఇంటికే పరిమితమై, కూలర్లు,ఏసీ ల వద్దే సేదదీరుతున్న పరిస్థితి.ఏది ఏమైనా తీవ్రమైన నిప్పులుకురుస్తున్నఎండల బారి నుండి రక్షించుకోవడానికి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవడం తప్పని పరిస్థితి.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 17:** కోడిమ్యాల మండల కేంద్రంలోని అక్షయ ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత పిడుగు ప్రభాకర్ రెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయనతో పాటు సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని, భవిష్యత్తులో ఏ పార్టీలో చేరాలనే విషయంపై త్వరలోనే అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుని వెల్లడిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో తనకు సొంత పార్టీ వారే అన్యాయం చేశారని, అధిష్టానం కూడా తనకు సహకరించకుండా మాట తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేశామని, అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకులకు పెద్దపీట వేయడం లేదన్నారు. కాగా శుక్రవారం కొడిమ్యాల మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

### మొక్కట్రావుపేటలో
## అంగన్వాడీ పోషణ్ పక్వాడ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17.** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేటలో శుక్రవారం జరిగిన అంగన్వాడీ పోషణ పక్వాడ కార్యక్రమంలో తల్లి,శిశు పరస్పర సంభాషణ, ఆటల ఆధారిత అభ్యసన ప్రదర్శనల గురించి అవగాహన కల్పించారు. సమావేశంలో సెక్టార్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ తల్లులు పిల్లల భాషా నైపుణ్యాలను పెంచేందు కు వారితో మాట్లాడుతూ వాళ్లు తిరిగి మాట్లాడే విధంగా ప్రేరేపిం చాలని, పోషకాహారం అందిస్తూ పిల్లలకు శారీరక మానసిక పెరుగుదలకు తల్లిదండ్రులు సంరక్షకులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస లక్ష్మన్,పంచా యతీ పాలకవర్గం,కార్యదర్శి ఆశ వర్కర్ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## తిమ్మాపురం బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 17 :** ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రమును సర్పంచ్ అందె సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా తీవ్రమైన ఎండలు కొడుతున్నటువంటి సందర్భంలో ప్రయాణించే ప్రయాణికుల కోసం బస్టాండ్ ఆవరణలో ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టాలని ఉద్దేశంతో ప్రజల దహర్తిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు త్రాగునీరు సౌకర్యాన్ని బస్టాండ్ ఆవరణలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ మరియు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గోల్డెన్ అవర్‌లో మీ సహాయం

### ఒక ప్రాణానికి, వారి కుటుంబానికి అండ:

### గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 17.** రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, ప్రజల ప్రాణరక్షణలో అత్యంత కీలకమైన "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోల్డెన్ అవర్ స్పందన, ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో మొదటి గంటలో తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఫస్ట్ ఎయిడ్, గాయపడిన వారికి తక్షణ సహాయం, సురక్షిత రవాణా విధానాలపై వివరించారు.సీఐ మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే "గోల్డెన్ అవర్"లో సరైన చర్యలు తీసుకుంటే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మాత్రమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద స్థలంలో వేగవంతంగా స్పందించడం, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం, అంబులెన్స్ సేవలను సమన్వయం చేయడం వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు వీ లవ్ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజెఎఫ్ 'మీడియా డైరీ' ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఏప్రిల్ 17:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టిడబ్ల్యూజెఎఫ్ 'మీడియా డైరీ - 2026' ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి. రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం టిడబ్ల్యూజెఎఫ్ నిరంతరం పోరా డుతుందని తెలిపారు. మీడియా ప్రతినిధులకు ఈ డైరీ ఎంతో ఉపయోగక రంగా ఉంటుందని, ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరచడం అభినందనీయమని ఆయన కొనియాడారు. జర్నలిస్టులు వృత్తిపరమైన విలువలను పాటిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.

## భారతదేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిల్పాలనే లక్ష్యంతో హిందూ సమ్మేళనం

### -శ్రీ రామాంజనేయ హిందూ సమ్మేళన కరపత్రాల ఆవిష్కరణ -19న శ్రీ రామాంజనేయ హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎడ్ల అంగడి బజార్లో ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు పెద్ద ఎత్తున తలపెట్టిన శ్రీరామాంజనేయ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికలను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు బొమ్మ కంటే భాస్కర్ గుప్తా గరి పెల్లి భాస్కర్ గుప్తా రాజు గుప్తా శ్రీ ఆంజనేయ స్వామి మాలదారులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పోతూ ఆంజనేయులు మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట రాగట్లపల్లి నారాయణపూర్ బండ లింగంపల్లి సింగారం దుమాల అక్కపల్లి గ్రామాల హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, దేశానికి ఆత్మ హిందూధర్మం హిందూ సంస్కృతి హిందూ సమాజం హిందూ సమాజాన్ని చైతన్వంతం చేసి సమాఖ్య పరిచే మన దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిల్పాలనే లక్ష్యంతో నీటి కాలమాన పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళను ఎదుర్కొనేందుకు హిందువుల ఐక్యత అవసరమన్నారు హిందూ సమాజం పట్ల గౌరవం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకితభావం సేవాగుణం వంటి వాటిని అవలంబించేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది.హిందూ సమ్మేళ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా పాల్గొని సాధారణంగా ఆహ్వానిస్తున్నామన్నారు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం సమూహిక హనుమాన్ చాలీసా పారాయణం చిన్నారులతో సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు గంప నాగేంద్రం గుప్తా బొమ్మ కంటి రవీందర్ గుప్తా చకిలం మధు గుప్తా ఆంజనేయులు గుప్తా , రాము గుప్తా , దొంతి అమరేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డి , వార్డు సభ్యులు మాలోక్ సాయి కిరణ్ నాయక్, ద్యాగం ఆగయ్య తదితరులు పాల్గొన్నారు

## గంభీరావుపేట సెక్షన్‌లో 3.0 కి.మీ. 33కేవీ ఇంటర్‌లింక్ లైన్ విజయవంతంగా చార్జ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 17 :** రాజన్న సిరిసిల్ల సర్కిల్, గంభీరావుపేట సెక్షన్ పరిధిలోని కొత్తపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించే మహత్తర లక్ష్యంతో 3.0 కిలోమీటర్ల పొడవైన 33కేవీ ఇంటర్‌లింక్ లైన్‌ను విజయవంతంగా శుక్రవారం చార్జ్ చేశామని ఎన్పీడీసియల్ చీఫ్ ఇంజినీర్ (ఆపరేషన్స్-1), శ్రీ బి. అశోక్ గారు తెలిపారు.విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో చేపట్టిన ఈ ఇంటర్లీకింగ్ లైన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్), సిరిసిల్ల శ్రీ టి. వేణు మాధవ్ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి సమక్షంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడిందనీ అన్నారు.ఈ ఇంటర్‌లింక్ లైన్ ప్రారంభంతో కొత్తపల్లి, శ్రీగాధ, కొల్లమడ్డి, రాజుపేట గ్రామాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని శ్రీ అశోక్ గారు స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు లేదా భారీ వర్షాలు, ఈదురుగాలులు, ఉరుములు మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రధాన విద్యుత్ లైన్లలో అంతరాయాలు సంభవించినప్పుడు, ఈ ఇంటర్‌లింక్ లైన్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో నిరవధికంగా విద్యుత్ సరఫరా కొనసాగించడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. దీని వలన గ్రామీణ ప్రాంత వినియోగదారులకు కరెంటు అంతరాయాలు గణనీయంగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యుత్ సరఫరాలో నిరంతరత సాధించడం వలన ఈ గ్రామాల రైతులకు వ్యవసాయ విద్యుత్ సకాలంలో అందుతుందని, గృహ వినియోగదారుల కు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు లభిస్తాయని, స్థానిక చిన్న పరిశ్రమలకు వ్యాపారాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని శ్రీ అశోక్ గారు వివరించారు. ఈ ఇంటర్‌లింక్ లైన్ ఏర్పాటు వలన విద్యుత్ వ్యవస్థలో రెండు మార్గాల సరఫరా అందుబాటులోకి వచ్చిందని, ఇది ఆధునిక విద్యుత్ పంపిణీ వ్యవస్థకు ఒక మైలురాయి అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో, అత్యంత నేర్పుతో విజయవంతంగా పూర్తిచేసిన గంభీరావుపేట సెక్షన్ సిబ్బందిని, సంబంధిత ఇంజినీర్లను సీఈ శ్రీ బి. అశోక్ గారు , ఎస్ఈ శ్రీ టి. వేణు మాధవ్ గారు అభినందించారు. గ్రామీణ ప్రాంత వినియోగదారులకు అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ విభాగపు అత్యున్నత లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం శ్రమిస్తామని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సర్కిల్ పరిధిలోని ఇతర సబ్‌స్టేషన్లకు కూడా ఇలాంటి ఇంటర్‌లింక్ లైన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్) శ్రీ టి. వేణు మాధవ్ గారు, డివిజినల్ ఇంజినీర్ శ్రీ ఎన్. అంజయ్య గారు, అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ శ్రీ శ్రీనివాస్ గారు, అసిస్టెంట్ ఇంజినీర్లు శ్రీ ఆనంద్ గారు, శ్రీమతి పద్మ గారు మరియు గంభీరావుపేట సెక్షన్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న మిలీనియం స్కూల్స్




**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 17:** ప్రసిద్ధ విద్యా సంస్థ అయిన లీడ్ నిర్వహించిన శిక్ష అవార్డ్స్ లో భాగంగా, సంస్థ రూపొందించిన కరికులం ఆధారంగా దేశంలోని అనేక పాఠశాలలను సమీక్షించి, ఆ కరికులాన్ని అత్యుత్తమంగా అమలు చేసిన స్కూళ్లను ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేస్తారు. ఈ క్రమంలో మిలీనియం స్కూల్ జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి ఈ "లి శిక్ష అవార్డు" ను సొంతం చేసుకుంది. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి కి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఈ విజయానికి ప్రధాన కారణం స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, సిబ్బంది,విద్యార్థుల కృషి అని తెలిపారు. ప్రతి ఒక్కరి అంకితభావం, క్రమశిక్షణ, మరియు నాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందని పేర్కొన్నారు.అదేవిధంగా, "మా మిలీనియం స్కూల్ ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేటెడ్ వెర్షన్‌లో ముందుకు సాగుతూ, ఆధునిక విద్యా విధానాలను అమలు చేస్తోంది. విద్యార్థులకు ఉత్తమమైన నేర్చుకునే వాతావరణాన్ని అందించడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు.మిలీనియం స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ఆధునిక బోధన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. ఈ అవార్డు, స్కూల్ నాణ్యతకు మరియు బోధనలో ఉన్న ప్రతిభకు మరో గుర్తింపుగా నిలిచింది.భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలను సాధిస్తూ, విద్యా రంగంలో మిలీనియం స్కూల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ వరుణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# జగిత్యాల సభ రాష్ట్ర రాజకీయాల్లో ఒక చారిత్రక మలుపు

**-తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్న కేసీఆర్ సభ**
**-ప్రజల ఆకాంక్ష ఒక్కటే.. రేవంత్ పోవాలి... కేసీఆర్ రావాలి.**
**-కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రానికి మళ్ళీ సుపరిపాలన.**
**-రేవంత్ రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత..**
**-కేసీఆర్ కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ.**
**-మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్ల దోపిడీ.**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ కోరుట్ల, ఏప్రిల్ 17 (చురకలు):** ఈ నెల 20వ తేదీన జగిత్యాలలో నిర్వహించనున్న భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు బహిరంగ సభను కోరుట్ల నియోజకవర్గం నుండి వేలాది గా తరలివచ్చి విజయవంతం చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జగిత్యాల సభ కేవలం ఒక రాజకీయ సభమాత్రమే కాదని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోయే సభ జగిత్యాల సభ అని ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఈ సభలో భాగస్వాములు కావడం వారి అదృష్టమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలన పోవాలి -మళ్ళీ కేసీఆర్ రావాలి అనే నినాదం మార్మోగుతుందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే సభ విజయంపై తనకు పూర్తి నమ్మకం కలుగుతోందన్నారు. కార్యకర్తలు లేకపోతే నాయకుడు లేడని, పార్టీ లేదని, మీతోనే నాయకుడు.. మీతోనే పార్టీ అని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని, నాయకుడికి వెన్నంటి ఉండే ఇలాంటి కార్యకర్తలు ఉన్నంత వరకు ఏ ఎన్నికనైనా సునాయాసంగా గెలవవచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి ఆ పార్టీలో జరుగుతున్న అన్యాయంపై వేముల స్పందించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిబద్ధత కలిగిన జీవన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని వేముల పేర్కొన్నారు. నియోజకవర్గాల్లోని రైతులు, మహిళలు, వృద్ధులు మరియు సామాన్య ప్రజలను పలకరిస్తే రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి ఇదే ఇప్పుడు తెలంగాణ అంతటా వినిపిస్తున్న ప్రజావాణి అని ఆయన ఉద్ఘాటించారు. ఈ దుర్మార్గపు పాలనను అంతమొందించడానికి జగిత్యాల సభ తొలి అడుగు కాబోతుందని, ప్రజలందరూ ఏకమై కేసీఆర్ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో 3 నెలల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అమలు చేయలేక రేవంత్ రెడ్డి మాట మారుస్తున్నారని, తెలంగాణ దేశంలోనే సముద్ర తీరం లేని ఏకైక రాష్ట్రం అని రేవంత్ రెడ్డి అనడం ఆయన అజ్ఞానానికి పరాకాష్ట అని, దేశంలో ఉత్తర భారతం అంతా సముద్ర తీరం లేని రాష్ట్రాలే ఉన్నాయని, ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడే వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్టకరమన్నారు. ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుందని, కేటీఆర్ పై ఇప్పటికే ఐదు కేసులు పెట్టారని, కేసీఆర్పై, హరీష్ రావుపై, తనపై కూడా కేసులు పెడుతూ భయ పెట్టాలని చూస్తున్నారని, ప్రజా పోరాటాలను ఆపడం ఎవరితరం కాదని హెచ్చరించారు. కేసీఆర్ తెలంగాణను కడుపులో పెట్టుకుని చూసుకుంటే, రేవంత్ రెడ్డి మాత్రం అబద్ధాలనే పాలసీగా మార్చుకుని ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, కేవలం అవినీతి అక్రమాలతో దోపిడీకి తెరలేపిందని ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, మక్కల కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మద్దతు ధర రూ. 2,400 ఉండగా, కేవలం రూ. 1,500 నుండి 1,600 కే రైతులు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సంజయ్ స్వయంగా మక్కల సంచి నెత్తిన పెట్టుకుని నిరసన తెలిపినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో రూ. 1,50,000 కోట్లతో అతి పెద్ద దోపిడీకి కాంగ్రెస్ స్కెచ్ వేసిందని విమర్శించారు. డ్రైనేజీ నీటిని ఆపడం, శుద్ధి చేయడం, గోదావరి నీళ్లు తెచ్చి మూసీని క్లీన్ చేయడం పక్కన పెట్టి, వేల కోట్ల భూముల చుట్టూ ముఖ్యమంత్రి ప్రదక్షిణలు చేస్తున్నారని మండిపడ్డారు. మార్కెట్లో రూ. 6,500 కే దొరికే ఫోన్లను, అంగన్వాడీల కోసం రూ. 11,600 పెట్టి కొనుగోలు చేస్తూ రూ. 30 కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. కిలోమీటరు రోడ్డు విస్తరణకు రూ. 1.5 కోట్లు ఖర్చవుతుంటే, హామ్ మోడల్ పేరుతో కి. మీ కు రూ. 3.30 కోట్లు కేటాయించి, ముందస్తుగా 10శాతం అడ్వాన్స్ ఇస్తూ కమీషన్లు దండుకుంటున్నారని విమర్శించారు. ' మహిళలకు రూ. 2,500 ఇవ్వటానికి పెన్షన్ రూ. 4,000 పెంచడానికి డబ్బులు లేవు కానీ మూసీకి మాత్రం రూ. లక్షా యాభై వేల కోట్లు ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తే కమీషన్ రాదు.. మూసీ పనులైతే వేల కోట్లు వస్తాయని ముఖ్యమంత్రి ఆరాటం అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి భూమి మీద నుండి ఆకాశం దాకా పాకిందని, దొరికినంత దొ చుకో.. దాచుకో అన్న చందంగా పరిపాలన సాగుతోందని.. అందుకే ప్రజలు మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, జిల్లా పార్టీ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి



**-కలెక్టర్ గరిమా అగ్రవాల్**
**-సిరిసిల్ల అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ -17 :** ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లకు
## ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్



**చురకలు ప్రతినిధి నిర్మల్, ఏప్రిల్, 17:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువులోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## డిజిపి శివధర్ రెడ్డి
# చేతుల మీదుగా బహుమతి అందుకున్న వర్షిత

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా కరీంనగర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని అల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్‌కు చెందిన అడెల్లి వర్షిత ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,( ఐపీఎస్) చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు. డిజిపి శివధర్ రెడ్డి



మాట్లాడుతూ..చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండటం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని, వర్షిత సాధించిన విజయం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సామాజిక అంశాలపై విద్యార్థులకు ఉన్న అవగాహనను పరీక్షించేందుకు నిర్వహించిన ఈ పోటీల్లో వర్షిత రాసిన వ్యాసం ఉత్తమమైనదిగా నిలిచింది. ఈ కార్యక్రమం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి , పాఠశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ తదితరులున్నారు.

# వినతి పత్రం అందజేత

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 17:** ప్రతిఘటన పిలుపు మేరకు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ ,పెన్షనర్స్ కమిటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భోజన విరామం సమయం లో వీణవంక తహసీల్దార్ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ సతీష్ కి వినతి పత్రం అందజేసిన నిరసన తెలియజేసిన తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు,టీచర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగుల డిమాండ సాధన కోసం సమస్యలు పరిష్కారం దిశగా పోరాటం సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం ఉద్యోగులు, టీచర్స్ పాల్గొన్నారు.